## ఐటి ల్యాబ్‌ను తనిఖీ చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న పారితోష్ పంకజ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** జిల్లా పోలీసుకార్యాలయంలోగల ఐటి ల్యాబ్‌లను మంగళ వారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ.. ఐటి సెల్ సిబ్బంది విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. టెక్నికల్ పరంగా ఐటి సెల్ అనేది జిల్లాకు వెన్నెముక వంటిదని, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోఉన్న ఈరోజుల్లో జిల్లా పోలీసు శాఖ మరింత మెరుగ్గా పనిచేయడానికి ఐటి సిబ్బంది సేవలు కీలకం అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన లో ఐటి సెల్ సిబ్బంది సేవలు మరువలేనివని అన్నారు. ఎస్పీ వెంట ఐటి సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐటి సిబ్బంది తదితరులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## అనన్యను సన్మానించిన సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కూచిపూడి నాట్యంలో గిన్నిస్ రికార్డు సాధించిన తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన మందపురం అనన్యను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మంగళవారం సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అనన్య కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ల 10వ తరగతిలో విద్యను అందు కుంటోంది. గత సంవత్సరం డిసెంబర్ 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డును అనన్య సాధించింది.



అనున్యను సన్మానిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి

**కోహెడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మత్స్యకారులు ఆర్థికంగా ఎద గాలనే ఉద్దేశంతోనే వారికి ఉన్న ఇబ్బందులు,సమస్యలను తెలుసుకుని వారిని బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరిస్తుం దని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. మంగళ వారం మండలంలోని శనిగరం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘంతో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిషరీస్ బ్రాంచ్ అధ్యాపకులు,విద్యార్థులు,శనిగరం మత్స్యకార సొసైటీ సంఘం,వివిధ ప్రయివేట్ కంపనీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్య కార సంఘాలను అభివృద్దిలోకి తీసుకురావడానికి మత్స్య సొసైటీ మార్కెటింగ్ ఫెసిలిటీస్ ప్రారంభించడం కోసం ప్రైవేట్ కంపనీలను అను సందానం చేయడం కోసం డిగ్రీ కళాశాల మత్స్యశాఖ విద్యార్థులు, అధ్యాపకు లను ఇక్కడకు తీసుకురావడం జరిగిందన్నారు.శనిగరం రిజర్వాయర్‌పై మత్స్యకారులను బలోపేతం చేసిన తర్వాత ఈ ప్రక్రియ జిల్లా మొత్తం అమలు చేస్తామన్నారు.నూతన పాలసీని తీసుకువచ్చి వారికి ఆదాయం పెంచే ఆలోచనలో ఉన్నామని మిషన్ భగీరథ, నీటి పారుదలశాఖ అధికారులతో చర్చించి వాటర్ పారామీటర్ చెక్‌చేసేలా చర్యలు తీసుకుం టామన్నారు. అంతకముందు శనిగరంలో జరుగుతున్న ధాన్యం కొను గోలు కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, క్రిషి కల్ప ఫౌండేషన్ సిఈవో సిఎం పాటిల్ ఆర్డీవో రాంమూర్తి, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కొమురయ్య, తహసీల్దార్ సురేఖ, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి ఉన్నారు.

## భూభారతి చట్టాలతో రైతులకు మేలు

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



భూ భారతి కొత్త చట్టాలపై అవగహన కల్పిస్తున్న బక్కి వెంకటయ్య

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఎప్రిల్ 22, ప్రభాతవార్త:** భూ భారతి కొత్త చట్టాలతో రైతుల భూ సమస్యలు తక్షణమే పరిష్కా రం అవుతాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం దుబ్బాక తాహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ఆర్డీవో సదానందం ఆధ్వర్యంలో భూ భారతి కొత్త చట్టా లపై అవగహన కల్పించడం జరిగింది. అలాగే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల భూమి సమస్యలు తాహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులు భూ సయస్యల కోసం కోర్టుకు వెళ్ళవలసిన అవసరం లేదని, అధిక సమ యం, అధిక ఖర్చు లేకుండా గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కా రం దొరుకుతుందని తెలిపారు. రైతులు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందని, భూహక్కుల కోసం రైతులకు కనీస అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఎవరైతే నీతి నిజాయితీగా భూమి పై హక్కు కలిగి ఉంటారో వారికే ఈ చట్టం ద్వారా నాయ్యం జరుగుతుందన్నారు.సమావేశంలో రైతులు అడిగిన సందేహలను నివృత్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో దుబ్బాక తాహసిల్దార్ సంజయ్ కుమార్, ఎంపీడీవో భాస్కర్ శర్మ, వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, మండలంలోని రైతులు, అధికారులు, ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితురాలికి జగ్గారెడ్డి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం



క్యాన్సర్ బాధితురాలికి 10లక్షల అంద చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సదాశివపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** క్యాన్సర్ వ్యాధితో అవస్థలు పడుతున్న భర్త చనిపోయి ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తున్న సదాశివపేట పట్టణానికి చెందిన ఆమనికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్‌రెడ్డి (జగ్గారెడ్డి) అపన్నహస్తం (10లక్షల రూపాయలు) అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయిం చాలని తీసుకున్న నిర్ణయం మంచిదన్నారు. పేదలు క్యాన్సర్‌లాంటి వ్యాధులకు గురియితే దాతలు తమ వంతు సహకారం అందిం చాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి క్యాన్సర్ బాధితుల వివరాలను తీసుకుపోతామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## నేడు భూభారతిపై అవగాహన సదస్సు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** నేడు(బుధవారం) పట్టణం లోని రైతువేదికలో భూ భారతి చట్టంపై రైతులకు జిల్లా పాలనాధికారి రాహుల్‌రాజ్ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవ సాయశాఖ అధికారి లక్ష్మీ ప్రవిణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మద్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే అవగాహన సదస్సుకు రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

# భూ వివాద రహిత తెలంగాణానే లక్ష్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** భూ వివాద రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు పెద్ద శంకరంపేటలోని రైతు వేదికలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను సులభంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ధరణి పోర్టల్ వలన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సామాన్యునికి ఉపయోగపడే విధంగా అర్హులైన వారికి పట్టా చేయడం భూభారతి చట్టం ద్వారా సులువుగా చేయవచ్చని పేర్కొన్నారు. త్వరలోనే గ్రామ పరిపాలన అధికారుల నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉందో భూమికి భూధార్ కార్డు ఉండే విధంగా నూతన చట్టంలో పొందుపరచడం జరిగిందని వివరించారు. లబ్దిదారునికి ఇచ్చే పాస్ బుక్కులో అతని భూమి యొక్క మ్యాపును ఎంట్రీ చేయడం వలన భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉత్పన్నం కావని పేర్కొన్నారు. భూ భారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరం.. ఎమ్మెల్యే సంజీవరెడ్డి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం దురుద్దేశంతో ధరణి పోర్టల్ తేవడం వలన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ముఖ్యంగా పెద్ద శంకరంపేటలో ప్రభుత్వ భూములను గత బిఆర్ఎస్ నాయకులు పట్టాలు చేసుకున్నారని మండిపడ్డారు. భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి పారదర్శకంగా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి. మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్. తాసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో విఠల్రెడ్డి. నాయకులు సురేందర్ రెడ్డి. నారా గౌడ్. మధుసూదన్. సంతోష్ కుమార్. సత్యనారాయణ. రాజన్ గౌడ్ సుభాష్ గౌడ్. గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శిస్తున్న జిల్లా అడిషనల్‌కలెక్టర్ నగేష్

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలాన్‌శెట్టిపల్లి లోని ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్క రైతు ప్యాడి క్లీనర్‌తో ధాన్యాన్ని క్లీన్ చేసుకుని కాంటపెట్టాలని సూచించారు. రైతుల పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి బయట వారికి అమ్మ వద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అందుకు ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని దశలవారీగా సమస్యలను పరిష్కరించేందుకు తమ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్. స్థానిక తాసిల్దార్ కృష్ణ., నర్సింగ్ యాదవ్. ఏపీఎం శంకరయ్య. సిసి యాదగిరి. తో పాటు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాపగారి రమేష్‌గౌడ్ తదితరులు

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ప్రజా సంక్షేమ పథకాలు

### బిజెపి ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్

**నర్సాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశం లో ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్య క్షులు పాపగారి రమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలం నత్నాయపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు నీలి నగేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ అంగన్‌వాడీ కేంద్రంలోని వసతు లను పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పాపగారి రమేష్‌గౌడ్ మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిధులతోనే దేశంలో ప్రజా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీల నిర్వహణకు రోడ్ల మరమ్మతులు కొత్తగా రోడ్లు వేయడం, కిసాన్ సమ్మాన్ యోజన పథకంతో రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిం చడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్య క్షుడు నీలి నాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, బిజెపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మండల పరిధి మిర్జాపల్లి తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి మాణిక్యం, డీఈ యాదగిరితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఇంటి నిర్మా ణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట ఏఈ విద్యాసాగర్‌రావు, ఎంపీడీవో దామోదర్, పంచాయతీకార్యదర్శి గోపి ఉన్నారు.



మిర్జాపల్లితండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో మాట్లాడుతున్న దృశ్యం

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ జన జాగరణ అభియాన్

**మెదక్ అర్బన్ 22 ఏప్రిల్ ప్రభాతవార్త:** ఈరోజు అంబేద్కర్ జయంతి సదస్సు ఉత్సవాలు, వక్ఫ్ బోర్డు చట్టం సవరణ జన జాగరణ అభియాన్‌లొ భాగంగ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. వక్ఫ్‌చట్టాలపై అందరికీ అవగాహన కల్పిస్తూ పేద ముస్లింలకు చట్టంలో మార్పులు ఫలాలు అందాలని మోడీ తీసుకురావడం జరిగింది. కొంతమంది వ్యక్తులు ఈ చట్టంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ప్రతి బూత్‌లో, గ్రామంలో అందరికీ ఈ విషయాన్ని వివరించాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇంచార్జ్ మీసాల చంద్రయ్య ముఖ్య అతిథిగా వ్యవహరిచారు, మాజీ అధ్యక్షులు గడ్డమ్ శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, కొండల్ రావు, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పి.రమేష్‌గౌడ్, నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్య దర్శిలు మ్మెలన్‌రెడ్డి, శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు సుధాకర్, సుభాష్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు సతీష్, ఓబీసీ మోర్చా గడ్డం కాశి, కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ, దళిత మోర్చా అధ్యక్షులు మహిపాల్, గిరిజన మోర్చా అధ్యక్షులు రేడియా నాయక్, మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లా రెడ్డి, మండల అధ్యక్షులు బీజేపీ నాయకులు సంగసాని రాజు, రాంరెడ్డి, పాట్య నాగేష్ గౌడ్, మహేందర్‌గౌడ్, సంగమేశ్వర్, అనిల్, శ్యామ్, వేణు, ఎం.ఎల్.ఎన్.రెడ్డి, కార్యకర్తలు పాల్గొనారు.

## ఇంటర్ ఫలితాల్లో గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

**హత్నూర, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంబేద్కర్ గురు కుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభను చాటా రని ప్రిన్సిపాల్ మధుసూదన్ తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో ఎంపీసీ లో 83., 6 శాతం, బైపీసీలో 82.7 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఎంపీసీలు వంశి అనే విద్యార్థి 971 మార్కులు, బైపీసీలు శ్రవణ్ అనే విద్యార్థి 965 మార్కులు సాధించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాపన్నపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు కొత్తపల్లి, లక్ష్మీనగర్, ఎన్కేపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కావొద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలని సూచిం చారు. కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్‌గుప్తా, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, నరేందర్‌గౌడ్, డిసిసి అదికారి ప్రతినిధి శ్రీకాంతప్ప, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను

## ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

### మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోగా.. పదేళ్ల పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరి స్థితులు కనబడడం లేదని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల అధ్యక్షులు, మండల ఇన్‌చార్జీల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు పెద్దఎత్తున డబ్బులు ఖర్చు చేసి ప్రజలను సభకు తరలించాలని చూస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింద న్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎన్‌జివో భవన్‌లో వక్ఫ్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. సిద్దిపేట పట్టణంలో పార్టీ ప్రతిష్టతకు 2 కమిటీలు వేయాలని నిర్ణయం తీసుకున్నామని, ఈ నెల 25 లోపు మండల, బూత్ కమిటీల నియామకాలు పూర్తి చేస్తామన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తర్వాత పూర్తిస్థాయిలో జిల్లా కమిటీలు సైతం పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా నాయకులు పని చేయాలని అన్నారు. సమావేశంలో బైరి శంకర్‌ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపు రెడ్డి సురేందర్‌రెడ్డి, చొప్పదండి విద్యాసాగర్, రాంభూపాల్‌రెడ్డి, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

# ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్లకు అందని జీతాలు

**టేక్మాల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి బరువైంది. భరోసా కరువైందని చాలీచాలని వేతనాలతో ఫీల్డ్ అసిస్టెంట్లు కుటుంబాలతో బతుకు వెళ్లదీయలేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నా వేతనాలు నెల నెలా రాకపోవడం, ఉద్యోగ భద్రత లేకపోవడంతో భార్యాపిల్లలను ఎలా పోషించుకోవాలో తెలియక ఆందోళనకు గురవుతున్నామని వాపోతున్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని వేడుకుంటున్నారు. ఉపాధి హామీ పథకంలో కీలక విధులు నిర్వహిస్తున్న ఫీల్డు అసిస్టెంట్లు ఉపాధికి నోచుకోవడం లేదు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లో 29 గ్రామపంచాయతీలకుగాను 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లున్నారు. ఉపాధి కూలీలకు రెండు నెలల నుంచి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఐదు నెలలుగా జీతాలు రాక అనేక అవస్థలు పడుతున్నామన్నారు. దీంతో కుటుంబాలను పోషించుకునేందుకు దొరికినచోటల్లా అప్పులు తీసుకొచ్చి కుటుంబాలను పోషిస్తున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడం వల్ల గ్రామాల భౌగోళిక పరిస్థితుల పై తమకు పూర్తిగా అవగాహన ఉందని ప్రభుత్వం తమ సేవలను వినియోగించుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను పెంచుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఫీల్డ్ అసిస్టెంట్లు చెబుతున్నారు. కొన్ని గ్రామాలలో పనులు ఉన్నా కూలీల కొరత తీవ్రంగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లపాటు ఫీల్డ్ అసిస్టెంట్లను విధులకు దూరం గా ఉంచి తిరిగి 2022లో విధుల్లోకి తీసుకుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన తమ సమస్యలను పరిష్కరిస్తూ, తమకు రావాల్సిన ఐదు నెలల వేత నాలు వచ్చేలా చూడాలని వారు కొరుతున్నారు.



ఉపాధి, హామి పనులు చేస్తున్న కూలీలు

**ఎపిఓ పొలు వివరణ..**

పై విషయంపై టేక్మాల్ మండల ఉపాధి హామీ ఎపిఓ పొలును వివరణ కొరగా రెండు నెలలుగా ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్ల ఐదు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ సమస్య ఉందని టేక్మాల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ ఇబ్బందులతో మరో రెండు పెరిగిందన్నారు. త్వర లో జీతాల సమస్య తీరుతుందని ఆయన అన్నారు.

## హుస్నాపూర్‌లో వ్యక్తి ఆత్మహత్య

**చౌటకూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని హున్నాపూర్ లో చోటు చేసుకుంది. పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కథనం ప్రకారం... హున్నాపూర్ గ్రామానికి చెందిన వడ్డె రాఘవ(35) భార్య దుర్గమ్మ, ఇద్దర కుమార్తెలు ఉన్నారు. గత ఏడాది డిసెంబరులో భార్య దుర్గమ్మ అనారోగ్యంతో మృతి చెందిందని చెప్పారు. ఇద్దరు కుమార్తెలతో ఉంటున్న రాఘవ భార్య లేదని మనోవేదన చెంది జీవితంపై విరక్తి పెంచుకుని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి మామ వడ్డె వెంకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పాటిల్ వివరించారు.

## పొలం దారి విషయంలో ఒకరిపై దాడి.. కేసు నమోదు

**వెల్దుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండలంలోని ఎలుకపల్లి గ్రామానికి చెందిన కానికె జయరాములను అదే గ్రామానికి చెందిన కానికె రవి కత్తితో సోమవారం రాత్రి దాడి చేయడం జరిగింది. పొలం దారి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో కత్తితో పొడిచాడు. దీంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా బాధితుడు వెల్దుర్తి లోని మల్ల గూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### రూ 30 వేలు స్వాధీనం..తొమ్మిది మంది అరెస్ట్

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** పట్టణంలోని 4వ వార్డులో ఒక ఇంటిపై కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులు నిర్వహించిన తనిఖీలలో పేకాట ఆడుతూ 9 మంది పట్టుబడ గా వారిని అరెస్టు చేశారు. వారినుండి రూ 30వేలు స్వాదీనం చేసుకు న్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకోబో మని వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా పల్పడినట్లు తెలిసిన వారు 100 లేదా 8712667352 నంబర్‌లకు సంప్రదించాల న్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఈఎస్ఐసి కార్డు ద్వారా ఉచితంగా వైద్య సేవలు పొందే అవకాశం : శ్రీనివాస్ రెడ్డి



ఈఎస్ఐ కార్డు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఈఎస్ఐసి కార్డు ద్వారా ఉచితంగా వైద్య సేవలు పొందే అవకాశం ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నిజాంపేట రాజీవ్ గృహకల్ప మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఈఎస్ఐసి కార్డు పొందిన రాఘవులు పోతుకు మంగళవారం ఈఎస్ఐసీ సభ్యుల సమక్షంలో కొలను శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక రాజ్య బీమా సేవలు మెరుగైన ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. నిరుపేదల ఆరోగ్యానికి ఈఎస్ఐ కార్డు భరోసాగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన వారికి కార్డులను ఇప్పించడంలో మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మున్ముందు కూడా తమ సేవలను మరింత విస్తృతం చేయాలని సభ్యులకు సూచించారు. కాగా రాజీవ్ గృహకల్పలోని మదర్ థెరిస్సా విగ్రహం ఉన్న ఎత్తయిన ప్లాట్ ఫారంను ఎక్కి దిగేందుకు వీలుగా సుమారు 50 వేల రూపాయల వ్యయంతో నిచ్చెన ఏర్పాటు చేసేందుకు కొలను శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాఘవేందర్, వేణుగోపాల్, చంద్రశేఖర్, సంతోష్ కుమార్, రాజేశ్వర్, జ్యోతి చౌదరి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం అహర్నిశలు పాటుపడతాం

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని దర్గాలో ఉన్న ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న కార్తిక్‌రెడ్డి తదితరులు.

**నార్సింగి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** నిరంతరం నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం పరితపించిన ప్రజానాయకుడు ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు అహర్నిషలు పాటు పడుతామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని దర్గాలో ఉన్న ఇంద్రారెడ్డి విగ్రహానికి టీఆర్ఎస్ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజు నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా మా కుటుంబం మొత్తం ప్రజాసేవకు అంకితమయ్యిందన్నారు. నిత్యం ప్రజల మద్యనే ఉంటూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించడం కోసమే పని చేస్తున్నామన్నారు. ఇంద్రన్న పిలుపు మేరకు యుక్త వయసులో రాజకీయంలోకి వచ్చిన వారే నేటికీ రంగారెడ్డి జిల్లాలోని అన్ని పార్టీల్లో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు డాక్టర్ నవాబ్ ముంతాజ్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రవీందర్‌రెడ్డి, రాముడు యాదవ్, రవి కుమార్, పాండు, వెంకటేష్, సుధాకర్‌గౌడ్, చంద్రశేఖర్, అశోక్, శాంతి కుమార్, వినోద్, శామ్యూల్, పెంటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాలార్‌జంగ్ మ్యూజియంలో సమ్మర్ ఆర్ట్ క్యాంప్

**చార్మినార్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** సాలార్‌జంగ్ మ్యూజియంలో మే నెల 12 నుంచి 24 తేదీ వరకు బాల బాలికలు కోసం సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామని మ్యూజియం క్యూరేటర్ డాక్టర్. ఆర్.బి.నాయక్ తెలిపారు. 8 నుంచి 12 సంవత్సరాలు లోపు వయస్సు గల బాల బాలికలను జూనియర్లుగా, 13 నుంచి 16 సంవత్సరాలు వయస్సు గల బాల బాలికలను సీనియర్లుగా విభజించి సమ్మర్ ఆర్ట్‌ను జరుపుతున్నామని ఆయన తెలియజేశారు. యోగ, ఆర్ట్ లివింగ్, లెక్చరర్స్ ఆన్ ఇండియన్ ఆర్ట్, హెరిటేజ్ అవేర్‌నెస్, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎస్‌యుపిడబ్ల్యు తదితర అంశాలపై సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌లో శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. అసక్తి గల అభ్యర్ధులు 1500 రూపాయలు సాలార్‌జంగ్ మ్యూజియంలోని రిషప్సన్ కౌంటర్‌లో చెల్లించి ధర ఖాస్తు ఫారాలు పొంద వచ్చునని ఆయన తెలియ జేశారు. మే నెల 5వ తేదీ లోపు అడ్మిషన్ ఫారాలను సమర్పించాలని, మే నెల 8వ తేదీన ఫైనల్ లిస్ట్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నగరంలోని పాఠశాలు, హైస్కూళ్లకు చెందిన బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని మ్యూజియం క్యూరేటర్ ఆర్.బి.నాయక్‌తెలియజేశారు.

## జూపార్కులో ఐదు నుంచి పదవ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

**చార్మినార్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో మే నెల ఒకటి నుంచి జూన్ ముప్పై వరకు రెండు నెలలు పాటు ఐదు నుంచి పదివ తరగతి విద్యార్థులకు సమ్మర్‌ను క్యాంప్‌ను నిర్వహిస్తున్నామని జూ అధికారులు వెల్లడించారు. సమ్మర్ క్యాంపులో జూ పార్కులోని జంతువుల ఆహారం, జీవిత, విశేషాలతో పాటు జూ పార్కు చరిత్ర గురించి విపులంగా వివరిస్తారు. సమ్మర్ క్యాంపులో పాల్గొనే ప్రతీ ఒక్కరు రోజుకు వెయ్యి రూపాయలు చెల్లించ వలసి ఉంటుందని అధికారులు తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లో పర్యాటకులకు అల్పాహారం. భోజనం వసతిని కల్పిస్తున్నారు. అదే విధంగా జూ పార్కులోని ఎన్‌క్లోజర్‌లోని జంతువుల గురించి సమ్మర్ క్యాంపులో జూ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వివరిస్తారు. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన దలచిన వారు ఆన్‌లైన్‌లో వెయ్యి రూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని జూ అధికారులు కోరారు.

## సెయింట్ పీటర్స్ హై స్కూల్‌లో ఘనంగా ఎర్త్‌డే వేడుకలు



పర్యావరణ స్థిరత్వ వక్తచారును సత్కరిస్తున్న సెయింట్ పీటర్స్ స్కూల్ యాజమాన్యం

**కంటోన్మెంట్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** వరల్డ్ ఎర్త్‌డేను పురస్కరించుకొని బోయిన్‌పల్లి సీతారాంపూర్‌లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్‌లో మంగళవారం స్టార్ ఆఫ్ ఇన్‌స్ప్రెషన్ పేరిట మంగళవారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో వరల్డ్ ఎర్త్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పర్యావరణ స్థిరత్వం వక్తచార్ధ్యాయని ముఖ్య అతిథులుగా హాజరై వరల్డ్ ఎర్త్‌డే అంశంపై వివరించారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచాలన్నారు. విద్యార్థులు చిన్న వయసులో తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఎల్ఈడి స్క్రీన్, మ్యూ జిక్ లైట్లతో కళ్లకు కట్టినట్లు అకాశంలోని నక్షత్రాలు పక్కనే ఉన్నట్లుగా ఎల్ఈడి స్క్రీన్ వివేషంగా అకర్షించింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కరస్పాండెంట్ అల్ఫోన్స రెడ్డి, ప్రిన్సిపాల్ సువర్ణలు అతిథులకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## విఎన్ఆర్ కళాశాలలో 5 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**నిజాంపేట్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ప్రగతినగర్‌లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో రహదారుల వ్యవస్థలో భూకృత్రిమ పదార్థాల వినియోగంపై 5 రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. కేంద్ర రోడ్డు పరిశోధన సంస్థ (సిఆర్ఆర్ఐ), భారత ప్రభుత్వ వస్త్రమంత్రిత్వ శాఖ ప్రాయోజిత జాతీయ సాంకేతిక వస్త్ర సాధన పథకం కింద విఎన్ఆర్ విజెఐఈటీతో కలిసి కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఆర్ఆర్ఐ సంచాలకులు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్సి) అధ్యక్షులు ఆచార్య డా. మనోరంజన్ పరిడా పాల్గొన్నారు. సిఆర్ఆర సంస్థలోని సిఎస్ఐఆర్‌కి చెందిన వివిధ విభాగాల శాస్త్రవేత్తలు ఆచార్య డా. పులికంటి సుబ్రహ్మణ్య ప్రసాద్, ఆచార్య డా.కైతా రవీందర్, డా. గొట్టుముక్కల భరత్ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐటి రంగంలోనే కాక ఇన్ఫ్రా రంగంలోనూ హైదరాబాద్ ముందంజలో ఉందని ప్రశంసిస్తూ రహదారుల పరిణామంలో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉండటానికి 73 యేళ్ళుగా సిఆర్ఆర్ఐ 90 యేళ్ళుగా ఐఆర్సి కృషి చేస్తున్నాయని వివరించారు. విఎన్ఆర్ విజెఐఈటీ వంటి పేరెన్నిక గన్న విద్యాసంస్థతో సిఆర్ఆర్ఐ, ఐఆర్సి కలిసి సంయుక్త సాంకేతికసదస్సు నిర్వహణ, ఇంటర్న్షిప్ల అవకాశాలు వంటి భాగస్వామ్యానికి ఈ శిక్షణా కార్యక్రమం నాంది కానుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించన్న నిపుణులైన అనుభవజ్ఞుల ద్వారా నవీన సాంకేతికతల బాధ్యతాయుతమైన ప్రయోగాలని అందిపుచ్చుకోవాలని పాల్గొతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం తమ కళాశాల నిర్వహించే అవకాశానికి కృషి చేసిన తమ అడ్జంక్ట్ ప్రొఫెసర్ డా. సీతారామాంజనేయులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమన్వయకర్త అయిన సివిల్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు డా.ఎ. రమేశ్ జియోసింథెటిక్స్ వలన జరగనున్న అభివృద్ధిని స్థూలంగా వివరించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య డా. కె. రామూజీ మాట్లాడుతూ తమ విభాగం ద్వారా రూ.1.24 కోట్ల విలువ గల పరిశోధన, అభివృద్ధి జరిగిందని, ఈ శిక్షణ భరణీయాభివృద్ధి వైపుకు మరో అడుగు కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల డీన్ ఆచార్య డా. టి. వంశీ నాగరాజు కూడా ప్రసంగించగా మరొక సమన్వయకర్త, విఎన్ఆర్ విజెఐఈటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగ సహాయాచార్యులు డా. టి. నాగతేజ సభికులకు ధన్యవాదాలు తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో సత్తా చాటిన తెలుగు విద్యార్థులు



ర్యాంకర్లను సత్కరిస్తున్న అశోక్ నగర్ లోని లా ఎక్సిలెన్స్ ఐఎఎస్ అకాడమి అధినేత రాంబాబు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో తెలుగు విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. మంగళవారం అశోక్ నగర్ లోని లా ఎక్సిలెన్స్ ఐఎఎస్ అకాడమి, సిఎస్‌బి ఐఎఎస్ అకాడమికి రాంకుల పంట పండింది. అశోక్ నగర్ లోని లా ఎక్సిలెన్స్ ఐఎఎస్ అకాడమిలో శిక్షణ పొందిన సాయి చైతన్య జాదవ్ కు దేశవ్యాప్తంగా 68వ ర్యాంక్ వచ్చింది. ఈ అకాడమీ నుంచి 100కు పైగా విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 77 మంది మంచి ర్యాంకులు సంపాదించి తమ అకాడమీకి పేరు తీసుకువచ్చారని అకాడమీ చైర్మన్ డాక్టర్ రాంబాబు సంతోషం వ్యక్తం చేశారు. తమ అకాడమీకి ఎనిమిది, పదకొండు, పదిహేనుతో పాటు 31, 41, 43 ర్యాంకులతో పాటు వందల ర్యాంకులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**నాన్న కానిస్టేబుల్... అయినా కష్టపడి చదివా... ర్యాంకర్ సాయి చైతన్య జాదవ్**

గిరిజనుల జిల్లా ఆదిలాబాద్ జిల్లా పాల్తీ తండా కు చెందిన తాను ఆరవసారి సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసి 68వ ర్యాంకు సాధించడం జరిగిందని సాయి చైతన్య జాదవ్ అన్నారు. తాను ప్రభుత్వ జవహర్ నవోదయ స్కూల్లో చదువుకున్నానని కష్టపడి రాంక్ సాధించడం జరిగిందని అన్నారు.

**ప్రభుత్వ స్కూల్లో చదివి ర్యాంకు సాధించా... 938 ర్యాంకర్ శ్రీ నికేష్**

వరంగల్ జిల్లా హనుమకొండ ప్రాంతానికి చెందిన శ్రీనికేష్ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 938 ర్యాంకును సాధించారు. తన ప్రభుత్వ స్కూల్లో చదువుకొని, ఐదవ సారి పరీక్షలు రాసి విజయం సాధించానని అన్నారు.

## ప్రతి ఒక్కరిలో మాతృభాషాభిమానం ఉండాలి : హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్



కావ్యావిష్కరణ కావిస్తున్న జస్టిస్ కె.లక్ష్మణ్, నిత్యానందరావు, ఓలేటి, కిషన్‌రావు, సత్యనారాయణ, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మాతృభాష మీద అభిమానంతోపాటు తప్పకుండా మాతృభాషను నేర్చుకోవడమే కాకుండా మాతృభాషలో సంభాషించుకోవాల్సిన అవసరం ప్రతీఒక్కరికీ ఉందన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అప్పుడే మనకు, భాషకు మనుగడ, గౌరవాభిమానాలు చూరగొంటామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సత్కళాభారతి ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన కావ్యావిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ కె.లక్ష్మణ్ విశిష్ట అతిథులు డా. ఓలేటి పార్వతీశం, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, రచయిత కిషన్‌రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సత్కళాభారతి జి.సత్యనారాయణ తదితరులతో కలిసి న్యాయవాది సూగూరు కిషన్‌రావు రచించిన కవనం నా ఊపిరి కావ్యాన్ని ఆవిష్కరించి న్యాయవాది వృత్తిలో ఉండి కూడా ఎంతో ఆసక్తి, తెలుగు భాషాభిమానంతో అద్భుత కావ్యాన్ని రచించిన కిషన్‌రావుకు శుభాభినందనలు తెలిపారు. చివరిగా తెలుగుభాషను, భాషాభిమానులు, రచయితలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జస్టిస్ నొక్కివక్కాణించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేదే నిజమైన సేవ

**-బాలానగర్ డిప్యుటీ పోలీస్ కమిషనర్ సురేశ్‌కుమార్**



షాపూర్‌నగర్ చౌరస్తాలో వేసవి చలివేంద్రాన్ని ప్రారంభించి నీటిని అందిస్తున్న బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్, ఎసిపి హనుమంతరావు, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తదితరులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

చలివేంద్రాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేయాలని సైబరాబాద్ బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్ చౌరస్తాలోని ఇఎస్ఐ ఆసుపత్రి సమీపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ... సైబరాబాద్ పోలసు కమి షనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో చలివేంద్రాల ఏర్పాటుకు, ఇతర అవసరాలకోసం పోలీసులు, ప్రజలు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. బాలానగర్ ఎసిపి పరిధిలోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిదిలోని వివిధ ప్రాంతాలలో ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాల అమలుకు ప్రజలు ముందుకు వస్తే పోలీసులు తమవంతు సహాయ సమకారాలను అందిస్తారని సూచించారు. బాలానగర్ ఎసిపి హనుమంతరావు, జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌లు పూర్తి సహాయ, సహకారాలు అందించినట్లుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లోభాగంగా ఈ సేవాకార్యక్రమంలో ప్రజలను, చుట్టుపక్కల వ్యాపారులను కూడా భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ఫ్రైండ్లీ పోలీసింగ్ విధానం భవిషత్‌లో ఉత్తమఫలితాలను అందిస్తుందని అన్నారు. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజలు పోలీసులు నమన్వయంతో వ్యవహరిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమన్నారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ మాట్లాడుతూ షాపూర్‌నగర్ వంటి ప్రధాన కూడళ్లలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా చలివేంద్రాన్ని బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, బాలానగర్ ఎసిపి హనుమంతరావుల సహకారాలతోపాటు ప్రజల సహయ, సహకారాలు తీసుకున్నట్లు తెలిపారు.

## ఇష్టపడి చదివితే కష్టమేమి కాదు

**-సిఎస్‌బి అకాడమి అధినేత్రి బాలలత..**

**చిక్కడపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** కష్టపడి ఇష్టపడి చదివితే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ర్యాంకు సాధించడం పెద్ద కష్టమేమి కాదని ప్రముఖ విద్యావేత్త, సిఎస్బి అకాడమీ అధినేత్రి బాలలత అభిప్రాయపడ్డారు. ఈసారి సివిల్స్ పరీక్ష ఫలితాల్లో మధ్యతరగతి ర్యాంకులు సాధించడం గర్వకారణం అని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల చెందిన విద్యార్థి విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అన్నారు ఈ సందర్భంగా మంగళవారం అకాడమీ ఆవరణలో జరిగిన సన్మాన సభలో ర్యాంకర్లను సత్కరించి అభి నందించారు. సన్మానించారు. తమ అకాడమీకి పదికి పైగా అంకులు ర్యాంకులు వచ్చాయని, ఇందులో రావుల జయసింహారెడ్డి (46), సాయి చైతన్య జాదవ్ (68), కృష్ణ సాయి(190), పవన్ కుమార్ (375), సూర్య తేజ (647), సందీప్ కుమార్ (667), సాయి భార్గవ్(798), టి. సూర్య తేజ (799), సాయి మోహిని మానస (975) లు ర్యాంకులు సాధించాలని తెలిపారు.

## ఆప్కో కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



బస్తీలలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీలో మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. ఆఫ్కో కాలనీలో వేయ వలసిన సిసి రోడ్లు, బస్తీ దవాఖానా ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం, మహిళా సంఘం కమిటి హాల్ నిర్మాణం కోసం అధికారులతో కలిసి ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి కాంట్రాక్టులతో మాట్లాడి అధికారులకు తెలియజేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభం అయ్యే విధంగా చూడాలని ఆయన అధికాలను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీస్, సురేష్, రవి కుమార్, స్వామి లక్ష్మణ్, తిరుపతమ్మ, పారిజాతం లక్ష్మి, వెంకటేష్, ఎల్వీ రెడ్డి, కృష్ణారెడ్డి, తలారి చిన్న, పాండు, అనిల్, శంకర్ రెడ్డి. శేఖర్ జోష్వా పాల్గొన్నారు.

## రోడ్డులో ఇళ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇవ్వాలని వినతి

**- ప్రభుత్వ పాఠశాలకు 5.ఎకరాల స్థలం కేటాయించాలి**



రేడియల్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను కోరుతున్న వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు

**నార్సింగి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో రేడియల్ నిర్మాణం కోసం ఇళ్లను కోల్పోయిన బాధితులకు ప్లాట్లు ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను స్థానిక రాజకీయ నాయకులు కోరారు. మంగళవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిశుపాల్‌సింగ్ నేతృత్వంలో ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి కలిశారు. ఈ సందర్భంగా శిశుపాల్‌సింగ్ మాట్లాడుతూ వట్టినాగులపల్లిలో ప్రభుత్వ పాఠశాల చాలా ఇరుకుగా మారిందని, 1.నుంచి 10.తరగతుల వరకు పాఠశాల ఉన్నా, సరైన వసతులు లేవన్నారు. భావి భారత పౌరులను నిర్మాణం చేసే పాఠశాలకు 5.ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతున్నామన్నారు. అలాగే సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వట్టినాగులపల్లి వద్ద ఉన్న ఓఆర్ఆర్ జంటన్ వరకు వట్టినాగులపల్లి మీదుగా రేడియల్ రోడ్డు వేశారని, ఇందులో భాగంగా చాలా మంది పేదలు ఇళ్లు కోల్పోయరని, వారికి ప్లాట్లు ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. 300. గజాలలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మేయిన్ రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశామన్నారు. మా వినతిపత్రాన్ని చదివిన వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారని శిశుపాల్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ ముదిరాజ్, మేకల లక్ష్మణ్‌రెడ్డి, తారాసింగ్, కుమ్మరి చంద్రయ్య, రాగం సురేష్ యాదవ్, ఎరుల మాణిక్యం, మల్లేష్, యాదగిరి, నర్సిహ్మా, సాయితివారి తదితరులు పాల్గొన్నారు.

## స్థలాలు ఇచ్చేందుకు చొరవ చూపకపోతే సిఎం ఇంటిని ముట్టడిస్తాం





సమావేశంలో మాట్లాడుతున్న కనకం కొమురెల్లి

**సైఫాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలను తిరిగి వెనక్కి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో సిఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని అసోసియేషన్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కనకం కొమురెల్లి, తూము అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం నాలుగు సంఘాల ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ళ స్థలాల కోసం గోపన్‌పల్లిలో 427 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. ఇందులో బిటిఎన్జీవోస్, గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటి వాటాగా 189 ఎకరాలు వచ్చిందన్నారు. కాగా గత కెసిఆర్ ప్రభుత్వం అన్యాయంగా తమకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన భూమిని అన్యాయంగా తీసుకుందని వారు ఆరోపించారు. ఈ విషయంపై రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రిని కలిసి వివరించడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నుంచి నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 16 నెలలు గడిచినప్పటికి ఏలాంటి పురోగతి కనిపించలేదని, సిఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోసం గత 10 నెలలుగా సిఎంఒ కార్యాలయం చుట్టు తిరుగుతన్నప్పటికి అవకాశం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం తక్షణమే తమ సమస్యను పరిష్కారించాలని కోరారు.

## పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలి

**- మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి**



మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లంచ్ బాక్స్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

**నార్సింగి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు దాతలు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు మరింత మంది ముందుకు రావాలని మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మణికొండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు ఖాజాగూడకు చెందిన ఒక్రిడ్జ్ విద్యార్థులు ఉచితంగా లంచ్‌బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద బిడ్డలే చదువుతున్నారని, వారి విద్యాభివృద్ధికి ఆర్థికంగా స్థిరపడ్డ వారు సహకారం చేయాలని సూచించారు. ప్రతీఏటా దాతలు, స్వచ్చంద సంస్థలతో విద్యార్థులకు కంపాక్స్‌లు, స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, దుస్తులు ఇప్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దశరత్ నాయక్, నాయకులు బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, లక్ష్మీశ్రీ, శ్రవణ్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌లు వల్ల ఎన్నో లాభాలు : డైరెక్టర్ నగరాజు



కార్యక్రమంలో పాల్గొన్న రెయిన్బో హోం డైరెక్టర్ నాగరాజు, ప్రోగ్రాం కన్వీనర్ వి.పర్వతాలు, బాలికలు

**చార్మినార్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ప్రతీ ఒక్కరూ చదువు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని అశ్రిత రెయిన్బో హోం డైరెక్టర్ నాగరాజు అన్నారు. వేసవి కాలం సందర్భంగా మంగళవారం పాతబస్తీ దూద్‌బౌలి మహారాజ్ గంజ్‌లోని రెయిన్బో హోంలో బాలికలుకోసం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ (2025)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వేసవి సెలవులలో హోంకు చెందిన బాలికలకు సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామని తెలిపారు. నెల రోజు పాటు కొనసాగనున్న సమ్మర్ క్యాంప్‌లో బాలికలకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కరాటే, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు అంశాలపై అనువజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలియజేశారు. ప్రోగ్రాం కన్వీనర్ వి.పర్వతాలు మాడ్లాడుతూ బాలికలు సమ్మర్ క్యాంప్‌ను అన్ని విధాల సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలలో హోంకు చెందిన పన్నెండు మంది బాలికలు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కరాటే ఉపాధ్యాయులు దేవ కిరణ్, అశ్విన్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గాంధీనగర్ డివిజన్‌లో వేగవంతంగా డిసిల్టింగ్ పనులు

**-కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లలో వేగవంతంగా డీసిల్టింగ్ పనులను చేపట్టి పూర్తి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలలో డిసిల్టింగ్ పనులను పరిశీలించారు. అకాల వర్షాల వల్ల రోడ్లపై వరద నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్న ఫిర్యాదు మేరకు వివిధ ప్రాంతాలలో పర్యటించడం జరిగిందన్నారు. జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో వరదనీటి సమస్య వివరాలపై సమీక్షించి డివిజన్ లోనీ అన్ని ఏరియాల్లో కచ్చా మోరి పైప్ లైన్‌లలో పేరుకు పోయిన మట్టి, చెత్త చెదారాన్ని తొలగిం చేందుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అద్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, ఎం.ఉమేష్, ఆనంద్ రావు, సాయి కుమార్, డి.కుమార్, నీరజ్, ప్రశాంత్.. తదితరులు పాల్గొన్నారు.

## కావ్యారెడ్డి సంగీత సరస్వతి సేవలో తరించడం గర్వకారణం : సినీ హీరో సుమన్





గాయని కావ్యారెడ్డిని సత్కరిస్తున్న సినీ నటులు సుమన్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** వృత్తిరీత్యా అధ్యాపకురాలైన కావ్యారెడ్డి, అటు ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో పాటు సంగీత సరస్వతి సేవలో తరలించడం గర్వకారణమని ప్రముఖ సినీనటులు సుమన్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కావ్యరెడ్డి మ్యూజిక్ వరల్డ్ ఆధ్వర్యంలో 'సుశీలమ్మ పాటలతో సుమధర స్వరాభిషేకం-2 కార్యక్రమంలో గానకోకిల పి.సుశీల పాడిన పాటలలో 108కిపైగా పాటలు, పన్నెండు గంటల పాటు నిర్విరామంగా పాడి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్ట్స్ మూడింటిలో ప్రముఖ గాయని కావ్యారెడ్డి స్థానం సంపాదించినట్లు నిర్వాహకుడు బి.నరేందర్‌గౌడ్, చింతలపాటి వెంకటాచారి, రవికుమార్ ప్రకటించారు. హీరో సుమన్ మాట్లాడుతఊూ కృషి పట్టుదలకు, ఒక స్త్రీ శక్తికి నిదర్శనమన్నారు. వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు-2025, ఘంటసాల గోల్డ్ మెడల్‌తో కావ్యారెడ్డిని సత్కరించారు. ఇలాంటి అరుదైన ఘనత సాధించిన కావ్యారెడ్డిని పలువురు అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమంలో రమేష్ బ జాజ్, సైదారెడ్డి, డాక్టర్ విజేందర్‌రెడ్డి, గాయనీ గాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోయిన యువతిని కాపాడిన పోలీసులు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

అర్ధరాత్రి ట్యాంక్ బండ్‌లో దూకి ఆత్మహత్యకుయత్నం చేయబోయిన ఓ యూవతిని పోలీసులు కాపాడిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. నిజామాబాద్‌కు చెందిన చంద్రయ్య, విలసిని రాణి దంపతు లు ఓల్డ్ బోయిన పల్లి మల్లికార్జున కాలనీలో కుమారుడు ఫెడ్రిక్, కూతురు నాన్సీ (25 )లతో కలిసి నివాసం ఉంటు న్నారు, నాన్సీ కొంతకాలంగా అంశుమాన్‌తో ప్రేమలో పడిం ది ఈ విష్యం ఇంట్లో కూడా తెలి పింది. నాన్సీ వివాహానికి సమయం కావాలని కుటుంబ సభ్యులు కాలయాపన చేస్తు న్నారు. దీంతో మస్తాపం చెందిన నాన్సీ సోమ వారం ఆత్మ హత్య చేసుకుంటున్నట్లు తల్లికి ఫోన్‌చేసి చెప్పింది. దీంతో బయాందోళనకు గురైన తల్లి బోయిన్పలి పోలీసులకు ఫి ర్యాదు చేసింది వెంటనే స్పందించిన పోలీసులు ఫోన్ సిగ్నల్ ద్వారా ట్యాంక్‌బండ్‌పై ఉన్నట్లు గుర్తించారు. నాన్సీని అదు పులోకి తీసుకొని బోయిన్పలి పోలీస్ స్టేషన్‌కు తరిలించారు. అంతరం కౌన్సలింగ్ చేసిన పోలీసులు నాన్సీని కుటుంభం సబ్యులకు అప్పగించారు.

## ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్షను విరమిస్తున్న సిద్దేశ్వర్ పటేల్



ఢిల్లీలో సిద్దేశ్వర్ పటేల్‌చే ఆమరణ నిరాహార దీక్ష విరమింపజేస్తున్న సంజయ్‌సింగ్, ఆళ్ల రామకృష్ణ

**సైఫాబాద్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బిసిలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్‌లకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని, దేశ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అజాది జెఎసి చైర్మన్ బత్తుల సిద్దేశ్వర్‌పటేల్ మంగళవారం విరామ విరమణ చేశారు. ఓబిసి జాతీయ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్, సూరజ్ మండల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎఐసిసి ఓబిసి చైర్మన్ అనిల్ జైహింద్, సుప్రీంకోర్టు న్యాయవాది డా.కె.ఎస్. చౌహాన్ తదితరులు పటేల్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి బిల్‌వర్మతో జక్కని సంజయ్ బృందం చర్చలు చేసిన సందర్భంగా మంత్రి దీక్షను విరమించమని కోరారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జనగణనలో కులగణన చేపట్టాలని, బిసి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని కోరారు.



విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధరిత్రి దినోత్సవం

**మెదక్ ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న నిర్వహించుకునే ధరిత్రి దినోత్సవాన్ని కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఎకోక్లబ్, క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భూమిపై ఉన్న వనరులు, స్థిరమైన పద్ధతుల పట్ల కృతజ్ఞతలు పెంపొందించుకోవలసిన దినమే ఈ ధరిత్రి దినోత్సవం అని అన్నారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, అధ్యాపకులు డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ శరత్ రెడ్డి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపిక


చీమలపాడ్‌లో ఇందిరమ్మ ఇండ్ల కమిటి బాధ్యుల సమావేశం

**సిర్గాపూర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చీమలపాడ్ లోని పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ బాధ్యులతో ప్రత్యేకంగా సమావేశమై అర్హులైనవారిని ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ అబ్దుల్ నజీమ్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ చారి, పంచాయితీ కార్యదర్శి జయరాం, గ్యాసు పాటిల్,,పాషా, ఏక్‌నాత్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్షులు ఎస్.గణపతి అన్నారు. మంగళవారం మండల అధికారికి గణపతి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ గత ఐదేండ్లుగా వర్షాలకు ఇండ్లు కూలిపోయిన వారందరికి పరిహారం అందించాలన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో సభ విజయవంతాని తీసుకోవాల్సి న జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజల గురించి దిశా నిర్దేశం చేయనున్నారని, అందుకు పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో సభకు తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, పెంటారెడ్డి, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సంజీవ్‌రెడ్డి, నర్సింలు, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, బిసి సెల్ మండల అధ్యక్షులు అమిత్‌కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వహీద్, నాయకులు మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిన్నరెడ్డి, విజయ్, అబ్రహం, మాజీ ఎంపిటిసి సభ్యులు బస్వరాజ్, రాములు, శంకర్ పాల్గొన్నారు.

## కంగ్టి జడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎంకు ఘనంగా వీడ్కోలు



ప్రధానోపాధ్యాయులుకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల వెంకట్‌రామిరెడ్డికి మంగళవారం వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుడు పట్లోళ్ల వెంకట్‌రామిరెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు విఠల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కిఫా యత్ అలీ, మండల అధ్యక్షులు సంగ్‌శెట్టి. శంషోద్దీన్, ప్రతాప్‌రెడ్డి, మండల విద్యాధికారి రహిమోద్దీన్, ఎంపిడిఓ సత్తయ్య, ఎంపిఓ సుభాష్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు దండులా కదలిరావాలి : ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దండుగా తరలిరావాలని బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి సూచించారు. మంగళవారం రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, మాజీ కౌన్సిలర్లు, పార్టీనాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బిఆర్ఎస్ శ్రేణులక దిశానిర్దేశం చేస్తున్న ఆదర్శ్‌రెడ్డి

# భూభారతితో కబ్జా భూములకు విముక్తి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి, చిత్రంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి తదితరులు

**కంగ్టి, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** ఆక్రమణలకు, కబ్జాలకు గురైన భూములు భూభారతి చట్టంతో విముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తడ్కల్‌లోని దేవి ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టం పై నిర్వహించిన అవగాహనకార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ డి.మాధురి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌తో నష్టపోయిన లక్షలాది మంది రైతులు వినతి, ఎన్నికల హామీ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ధరణిలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉండేది కాదని, భూభారతిలో రెవిన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములను, రైతులను బెదిరించి కబ్జా చేసిన భూములకు విముక్తి కల్గించే భూభారతి చట్టంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి, రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**కంటైనర్ క్లినిక్‌ను ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే**

**కంగ్టి, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** సహర రూరల్ హెల్త్ సెంటర్, హైదరాబాద్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన కంటైనర్ క్లినిక్ (మినీ అంబులెన్స్ ఆటో)ను మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరు కాంత్రి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఐఓసీఎల్, సహారా సహకారాన్ని అభినందించారు. గిరిజనులు, ఆర్థికంగా వెనుకబడ్డ వారు నివసించే దూర ప్రాంతమైన కంగ్టి మండలాన్ని ఎంపిక చేసుకుని కంటైనర్ క్లినిక్ ఏర్పాటు చేయడాన్ని వారు ప్రశంసించారు. కార్యక్రమంలో ఐఓసీఎల్, సహార ప్రతినిధులు పాల్గొన్నారు.


అసిస్టెంట్ ప్రొఫెసర్లు మొకాళ్లపై కూర్చోని సమ్మె చేస్తున్న దృశ్యం

## రెండవరోజు కొనసాగిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మె

### -జేఎన్టీయూ గేటు వద్ద మొకాళ్లపై నిరసన

**చౌటకూరు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల గేటు వద్ద కాంట్రాక్టు అసిసెంట్ ప్రొఫెసర్‌లు నల్లబ్యాడ్జీలు ధరించి మొకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కళాశాల గేటు వద్ద అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు సమ్మెను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. ఉస్మానియా విశ్వవిదాలయంలో శాంతియుతంగా సమ్మె చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఆరెస్టు చేయడాన్ని నిరసన వ్యక్తం చేస్తున్న వారు ఖండించారు. అరెస్టుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందాలన్న ఆశయంతో సమ్మెను కొనసాగిస్తునట్లు నిరసన కారులు వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బేసిక్ ప, డీఏ, మూడు శాతం హెచ్‌ఆర్‌ఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బేతాళస్వామి జాతరలో పాచిబండ్ల ఊరేగింపు


బేతాళ స్వామి జాతర ఉత్సవంలో పాచి బండ్ల ఊరేగింపు దృశ్యం

**అల్లాదుర్గం, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో కొనసాగుతున్న శ్రీబేతాళస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ చుట్టూ పాచిబండ్లతో 5 ప్రదక్షిణలు చేశారు. ఆలయం చుట్టూ పాచిబండ్ల ఊరేగింపులో జాతర ఉత్సవాలు ముసినట్లు అయిందని ఆలయ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. జాతర ముగింపు ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయంలోస్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన ఆలయ కమిటి బాధ్యులను, భక్తులను సిఐ రేణుక అభినందించారు.

## నిజాంపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిజాంపేట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో నేడు (బుధవారం) ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో 765 డిజి రోడ్డు పనులలో భాగంగా 11 కెవి మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## నవాబుపేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**హత్నూర ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** హత్నూర మండలం నవబుపేటలో మంగళవారం ఉపాధి హామీ పథకంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమం మాజీ సర్పంచులు అన్వర్ హుస్సేన్. కిష్టయ్య స్థానిక నాయకులు ఎర్రోళ్ల గంగయ్య , మొగులయ్య ,ఆంజనేయులు, హరిబాబు, దేవయ్య, మల్లేశం,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డును పనులు ప్రారంభిస్తున్న పంచాయతీ కార్యదర్శి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## నార్లపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నిజాంపేట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఐకెపి నిర్వాహకురాలు లక్ష్మి ్మ సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి స్రవంతి, అధ్యక్షురాలు రేవతి, వివోఏలు రజిత, శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్ రవి,బోయిని చెంద్రం గ్రామస్తులు పాల్గొన్నారు.

**దర్పల్లిలో...**


ధర్పలిల్లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్థార్ మన్నన్

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్థార్ మన్నన్ సూచించారు. మంగళవారం మండల పరిధి ధర్పల్లి గ్రామంలోని సహకరా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులు తిసుకొచ్చిన ధాన్యాన్ని సరిగ్గా తూకం వేయాలన్నారు.మద్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ


డీఈవో రాధాకిషన్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విద్యార్థి మాధవి

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో గణితం, విజ్ఞాన శాస్త్రంపై నిర్వహించిన పోటిలో చిన్నశంకరంపేట ఆదర్శ పాఠశాల 7వ తరగతి విద్యార్థి బి.మాదవి అత్యుత్తమ ప్రతిభను కనబర్చి మొదటి బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా డీఈవో రాధాకిషన్ విద్యార్థికి ప్రశంసా పత్రం, బహుమతిని అందించారు.

## నార్లపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**నిజాంపేట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి స్రవంతి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 పైగా గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్, ఈసీజీ టెస్టులు నిర్వహించి అవసరమైనవారికి చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి శరీర సంబందిత వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, బోయినిచెంద్రం, సుధాకర్, మాజీ ఎంపిటిసి సుదర్శనం, కాసమైన శ్రీశైలం,మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.


ఖాజాపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## ఖాజాపూర్‌లో బడిబాట

**సిర్గాపూర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఖాజాపూర్‌లో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని గడప గడపకు తిరిగాడుతూ తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై పోషకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతీరావు, ఉపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**సిర్గాపూర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో మంగళవారం బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా విద్యను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో చీమల్‌పాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సు గొండ, ఉపాధ్యాయులు రాఘునాథ్ పాల్గొన్నారు.

## మనూర్ కళాశాలలో 93.5 ఉత్తీర్ణత

**మనూర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 93.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో జె.లక్ష్మి వేయి మార్కులకుగాను 866 మార్కులు, కృష్ణవేణి 800, బైపీసీలో జె.నవీత 721, జి శ్వేతా 711, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బి.ఇందుమతి 440 మార్కులకుగాను 326 మార్కులు, లక్ష్మీ 321, సిఈసి గ్రూప్‌లో సోనిబాయి వేయి మార్కులకు 615 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## ఆకట్టుకున్న సంకీర్తన నృత్యాలు

**సిర్గాపూర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామ శివారులోని సీమాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన సంప్రదాయ సంకీర్తన నృత్యాలు భక్తులను అలరించాయి. అఖండ హరినామ సప్తాహంలో అవధూత మహారాజ్ కర్తీనలు వినిపించి ఆధ్యాత్మిక విషయలను వివరించారు. కీర్తనలలో భాగంగా ఇరువురు చిన్నారులు సంప్రదాయ భజనలపై ఆధ్యాత్మిక నృత్యాలు చేసి సభికులను ఆకట్టుకున్నారు.

## పెద్దారెడ్డిపేటలో భవాని మాత ఉత్సవాలు

**పుల్‌కల్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పెద్దారెడ్డిపేటలో వెలిసిన తుల్జాభవాని మాత ఆలయ ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం ఉదయం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి చండీ హోమం, పూర్ణాహుతి, కుంకుమార్చన, హోమాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని సుందరంగా అలంకరించి లక్షదీపాలను వెలిగించారు. భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. కళాకరులతో ఏర్పాటు చేసిన సంగీత్ దర్బార్ అందరిని ఆకట్టుకుంది. బుధవారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బండ్లు, బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## సంగారెడ్డిలో బిఎస్ఎన్ఎల్ మేళా



సంగారెడ్డిలో బిఎస్ఎన్ఎల్ మేళాను నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** పట్టణం బైపాస్ రోడ్డులోని బిఎస్ఎన్ఎల్ జిఎం కార్యాయంలో కస్టర్ మేళాను నిర్వహించారు. మేళాలో భాగంగా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిండం జరిగిందని డిజిఎం శివరాం ప్రసాద్, ఎజిఎం బాలాజీలు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలను. పథకాలపై వివరించామన్నారు. కార్యక్రమంలో ఎజిఎం జగన్, ఎస్‌డిఈ లక్ష్మీనారాయణ, జెటిఓడబ్లు శ్రీనివాస్, సుబ్బమ్మ, జాన్సిరాణి, రోజ, యాదయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో నోవార్టిస్ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ మండల పరిధిలో 16 ప్రాథమిక పాఠశాలు, 06 ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్(ఆట సామాగ్రి) కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల్లోనే కాదు ఆటల్లోనూ రాణించాన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో పౌండేషన్ సంస్థ విజయ్ సుందర్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్త, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ప్రసాద్ గౌడ్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ కార్యదర్శి మహేష్‌గౌడ్, దాడిగా నరేష్, మల్లేష్‌యాదవ్, ఆంజనేయులు, అధికారుల, ఆర్డిఓ, ఎంపీడీవో, ఎంఈఓ పాల్గొన్నారు.

## మద్యం తాగి మళ్లీ బండి నడిపితే జైలుకే..!

### మెదక్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 36 మందికి జరిమానా...

**మెదక్ అర్బన్, ఏప్రిల్ (ప్రభాతవార్త):** మద్యం తాగి మరోసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కితే జైలుకే వెళ్తారని మెదక్ పట్టణ సీఐ నాగరాజు హెచ్చరించారు. మెదక్‌లో మద్యం తాగి వాహనం నడిపిన 36 మందికి కోర్టులో జరిమానా విధించారు. జరిమాన చెల్లించిన వారికి సోమవారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రాణాలే పోయే ప్రమాదం ఉందని, ఇటీవల జరిగిన చాలా వరకు ప్రమాదాల్లో మద్యం తాగి నడపడం వల్లే జరిగిందన్నారు. మీరు మద్యం సేవించి నడపడం వల్ల వేరే వారు ప్రమాదానికి గురై కుటుంబాల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగిన వారిపై తమకు ఎలాంటి కక్ష్య లేదని, తాగి వాహనాలు నడపడం వల్లే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నట్టు చెప్పారు. ప్రస్తుతం జరిమానాతో మాత్రమే వదిలి వేస్తున్నామని, మళ్ళీ మద్యం మద్యం తాగి మళ్ళీ బండి నడిపితే జైలుకే వెళ్లారని హెచ్చరించారు. అందరి వీడియోలు తమ వద్ద ఉన్నాయని మరోసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కితే కేసు నమోదుచేసి జైలుకు పంపిస్తామని చెప్పారు. ఇకనైనా మార్పు తెచ్చుకొని తాగి వాహనాలు నడిపించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ నాగరాజు

# మొదటి వారంలోనే జీతాలు అందచేయాలి

**సదాశివపేట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):** ప్రతిమాసం మొదటి వారంలోనే జీతాలు అందించాలని, పనిభారం తగ్గించడంతో పాటు శానిటేషన్ పనులను మాత్రమే అప్పగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం శానిటేషన్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్‌కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ కార్యదర్శి అంజయ్య, నాయకులు చౌదరి మనషెలోలు మాట్లాడుతూ కార్మికులకు క్రమం తప్పకుండా సకాలంలో జీతాలు అంద చేయకపోవడంతో కార్మికులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీతాలు అందక కుటుంబ పోషణ కొరకు వడ్డీలకు అప్పులు చేస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ విభాగంలో విధులోకి వచ్చిన కార్మికులకు శానిటేషన్ పనులు చేయించకుండా అధికారులు తమ కార్యాలయాల్లో పనులు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు శానిటేషన్ పనులు కాకుండా ఇతర పనులు అప్పగిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నగేష్, అనిల్, ఏలేందర్, నర్సింలు, కృష్ణ, సంతోష, రొక్కమ్మ, మొగులమ్మ, లక్ష్మి, ప్రమీల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు